

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక



# అక్షర జ్ఞానానికి అవస్థలు..



- పాఠశాల లేని ఔసలితండ
- బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులకు స్వస్తి
- చదువుకోవాలంటే నడవల్సిందే
- మధ్యలోనే చదువుమానేసిన విద్యార్థినిలు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–డిసెంబర్ 24 :

అదో ఏళ్లనాటి గిరిజన తండా.. చుట్టూ పచ్చని చెట్లు పొలాల మధ్యన శ్రమించే గిరిజన రైతన్నలు, పనులకు వెళ్లే ఆడ పడచులు, చెంగు చెంగున గంతులేసే లేగ దూడలు కనులార వీక్షించే దృశ్యాలు ఆ తండాలో దర్శనమిస్తాయి. కానీ ఆ గిరిజన బిడ్డలు అక్షరజ్ఞాన నేర్వాలంటే కాలి నడకన 4కీ.మీటర్లు నడవాల్సిందే. వ్యయప్రయాసలకోర్చి పొరుగు ప్రాంతాలకు వెళ్లి చదేవుకుంటున్నారు. తండాకు బస్సు సౌకర్యం లేక ఇంటర్, డిగ్రీ చదువులకు స్వస్తి చెబుతున్నారు. అత్యవసర సమయంలో ప్రైవేటు వాహనాలే దిక్కు. అలాంటి సమయంలో పలువురి విద్యార్థులు చదువు మధ్యలో ఆపేశారు. ఐనప్పటిని పట్టించుకునే వారే లేరు. రోడ్డు సౌకర్యం ఉన్న ఆ తండాకు బస్సు రాని పరిస్థితి. ఎవరీని నిందిచకుండా స్నేహితులతో కలసి వ్యవసాయ సాగులో తల్లిదండ్రులకు తోడ్పాటు అందిస్తున్నారు. మిగతా 2లో..







## నక్కలగండి భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

- ప్రభుత్వ స్థలంలో అన్ని మౌలిక వసతులతో కాలనీ నిర్మిస్తాం
- ముంపు గ్రామాలను ఆదుకోవడంలో కీలక చర్యలు: నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్
- రాజకీయాలకతీతంగా ముంపు గ్రామాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

మెయిన్ 3వ పేజీలో..

## అభివృద్ధి, సంక్షేమ పాలనే లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు–డిసెంబర్ 24:

అభివృద్ధి సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 62 మంది బాధితులకు మంజూరైన రూ.23,45 లక్షల సీఎం సహాయనిధి మిగతా 2లో..

# అక్షర జ్ఞానానికి అవస్థలు..

(మొదటిపేజీ తరువాయి..)

**ఔసలి పనులు చేసేందుకు వచ్చి..**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఔసలితండా రెండు శతాబ్దాల క్రితం వెలసిందని తండా వాసులు పేర్కొంటున్నారు. స్వతంత్ర్యంకు ముందే ఇక్కడకు ఇద్దరు తునుగూరి వంశస్తులు తమ కుల వృత్తి ఔసలి పని చేసేందుకు వచ్చి ఇక్కడ స్థిర పడ్డారు. చుట్టు ప్రక్కనున్న గిరిజనులకు ఆభరణాలు చేస్తూ వారితో మమేకం కావడంతో ఆ తండాకు ఔసలితండ పేరు వచ్చినట్లు వారు చెబుతున్నారు.



**35 కుటుంబాలు.. 148 మంది జనాభా..**

తండాలో జువ్వాలి, మాలి కుటుంబంతో పాటు 33 తునూగూరి కుటుంబాలతో కలిపి మొత్తం 148 మంది జనాభా ఉన్నారు. బొమ్మకల్లు జీపీ పంచాయితి పరిధిలో ఉండగా ఇటీవల నూతనంగా ఏర్పాటైన కాంద్యాతండా పరిధిలోకి వచ్చింది. వృత్తిలో భాగంగా తొర్రూరు, తిరుమలగిరి, సిద్దిపేట, హైదరాబాద్కు వారి వారసులు వలస వెళ్లి వచ్చిపోతుంటారు. మిగిలిన తండా వాసులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మండల కేంద్రానికి రావాలంటే 8 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. రేషన్ సరుకుల కోసం బొమ్మకల్లు గ్రామ పంచాయతికి, నిత్యవసర వస్తువులు, తదితర అవసరాల నిమిత్తం అత్యధికంగా తొర్రూరు పట్టణానికి వెళ్తారు.

**బస్సు సౌకర్యం లేక చదువులకు స్వస్తి..**

ఔసలితండాలోని విద్యార్థులు చదువుకునేందుకు బొమ్మకల్లు గ్రామంలోని ఉన్నటువంటి జెడ్పీ, ప్రాథమిక పాఠశాల్లో చదువుకునేందుకు సూమా రు. 4 కి.మీటర్ల దూరాన కాలినడక వెళ్లి చదువు కుంటున్నారు. ప్రాథమిక విద్యను 3, జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 5 విద్యను అభ్యసిస్తున్నారు. మార్గం మధ్యలో చెరువు, కోతుల బెడదతో బిక్కు బిక్కు మంటూ చదువుకోవాల్సిన పరిస్థితి. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు 6గురు చదువులకు స్వస్తి చెప్పా రు. ఇద్దరు ఆటోల్లో వెళ్లి చదువుకుంటున్నారు. గ్రామీణా ప్రాంత ప్రజలకు సౌకర్యార్థం ఆర్టీసీ ప్రవేశ పెట్టిన పల్లె వెలుగు బస్సులు రావటం లేదు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యానికి నోటు కోవడం లేదు. ఉచిత బస్సు సౌకర్యాం చేపట్టిన కానుం డి పూర్తిగా బస్సులు రావడం లేదని పేర్కొంటున్నారు.

**ఇటీవల నూతన జీపీ కాంద్య తండా ఏర్పాటు..**

బొమ్మకల్లు జీపీ పరిధిలో కాంద్యతండా, ఔసలితండాలు అప్పేటు గ్రామాలుగా ఉండేవి. కాగా ఇటీవల కాంద్యతండాను నూతన జీపీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ తండాలో గతంలో ప్రాథమిక పాఠశాల ఉండేది. విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాల మూసేశారు. నేడు ఆ తండా నుంచి ప్రాథమిక విద్యను 7. ఉన్నత విద్యను 11 మంది విద్యార్థులు బొమ్మకలు పాఠశాల్లో చదువుతున్నారు. వీరు కూడా 2. కి మీటర్లు నడుచుకుంటూ వెళ్లి చదువుకుంటున్నారు. రోడ్డుపై కిలో మీటర్ చెరువు కట్టపై మరో కిలో మీటర్ మేర నడుచుకుంటూ వెళ్లి చదువుతున్నారు. వీరికి కూడా కోతుల బెడద తప్పడం లేదు. నిత్యం బొమ్మకలు చెరువు నిండుకుండలా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో కోతులు, కుక్కలతో పాటు చెరువుకు రక్షణ కవచం లేక పోవడంతో ప్రమాద ఘటికలు హెచ్చరిస్తున్నాయి. అధికారులు చొరవ తీసుకొని నూతనంగా ఏర్పడిన కాంద్యతండాలో మూతబడిన పాఠశాలను పునః ప్రారంభిస్తే ఔసలితండా, కాంద్యతండాల విద్యార్థులకు నడకయాతన తప్పనుందని తండా వాసులు చెబుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పాలనే లక్ష్యం..









(మొదటిపేజీ తరువాయి..)

చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా బలోపేతం కానుందని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పథకం బీద కుటుంబాలకి ఆశాకిరణంగా ఉందన్నారు. ఈ పథకం ఒక వరం లాంటిదని, అవసరం ఉన్న వారు సద్విని చేసుకోవాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారికి తోడ్పాటు అందిస్తే కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని వివరించారు. ప్రజలకు కష్టసుఖాల్లో అండగా ఉండాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం సహాయ నిధి ద్వారా సాయం పొందిన లబ్దిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

# పోలీసు విచారణకు హాజరైన 'అల్లు'

**హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 24:**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీ సులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జు న్ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసు కున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వ హించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇవ్వారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచా రణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడి యో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్ను సంధ్య థియేటర్కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్రీకన్స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 24:**

భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినిమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్ఠాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోక్హార్ట్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది.





# అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలి

◆ డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి సభ్యులు ప్రజల సమస్యల మీద మణిపూర్ లో జరుగుతున్న దాడుల మీద పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేస్తే జవాబు లేని అధికార పార్టీ బిజెపి నాయకులు భారత జాతి ముద్దుబిడ్డ బహుజనల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ అంబేద్కర్ అని తలిచే కంటే భగవంతుని తలచుకుంటే పుణ్యం వస్తుందని వ్యంగ్యంగా మాట్లాడడం సరికాదన్నారు. బిజెపి నాయకులు మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పిస్తారే కానీ ప్రేమతో ఏ రోజు నివాళులు అర్పించలేదని గట్టిగా విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో కొనసాగుతూ రాజ్యాంగం రాసిన వ్యక్తిపైనే విమర్శ చేయడం బిజెపి నాయకుల మూర□త్వానికి నిదర్శనం అని విమర్శించారు. సామాన్యుల హక్కులను కాపాడేందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడకుండా ప్రజాస్వామ్యవాదులు ముందుకు కదిలి వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి మతాన్ని అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి రాహుల్ గాంధీ అధ్యక్షతన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడేందుకు కాంగ్రెస్ నాయకులు కంకణం కట్టుకోవాలని సూచించారు. అంబేద్కర్ ను అవమానపరచడం భారత దేశ ప్రజలు సహించారని రాజ్యాంగాన్ని రక్షించడానికి ఎంతకైనా తెగిస్తారని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మునిసిపల్ చైర్మన్ మహేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఇలా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి నాయకులు చీర్ల జనార్ధన్ కోళ్ల వెంకటేష్ రాగి వేణు సత్యశీలా రెడ్డి గణేష్ గౌడ్ నారాయణ రాములు యాదవ్ అశోక్ కుమార్ రెడ్డి పర్వతాలు మాధవరెడ్డి వేనాచారి ఆవుల చంద్రశేఖర్ గంగాధర్ గట్టు రాజు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన భవన్ నిర్మాణాన్ని నాణ్యవంతంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన భవన్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.





## తమ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, టీబీ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.కలెక్టరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 182 మంది శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోగా 27 మందికి దయాబెటిస్ నిర్ధారణ అయినట్టు, పదిమందికి బీపీ నిర్ధారణమైనట్లు, టీబి ఎక్సరే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లేని శ్రీనివాసులు, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఆశాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిఐటియు

- సిఐటియులోకి భారీగా చేరిన ఆశా వర్కర్లు
- ఫిక్స్ వేతనం, పని భద్రత కోసం డిసెంబర్ 28న బస్సు జాత జయప్రదం చేయండి
- ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపు

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 25

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పిహెచ్సి నుండి ఆశా వర్కర్లు సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ ఆశాల కోసం సిఐటియు నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆశాలు అంకిత భావంతో పనిచేస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సామాజిక భద్రత కల్పిస్తూ రిటైర్ అయిన ఆశాలకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆద్వర్యంలో ఆశా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాత మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 28వ తారీఖున చేరుకుంటుందని, ఆశాలందరు అధిక సంఖ్యలో జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, పెద్ద



వంగర మండల కార్యదర్శి రాపోలు వీరన్న, ఆశా నాయకురాళ్లు రేణుక, అరుణ, శోభ, సంధ్య, సునిత, సమ్మక్క, శ్రీలత, ఉపేంద్ర, ఇంద్ర, సంధ్య, శ్రీలత, స్వరూప, నాగేశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగునికి చేయూతనందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) డిసెంబర్ :24

సదాశివపేట పట్టణంలోని డబల్ బెడ్రూమ్ ప్రాంతానికి చెందినటువంటి బొంతపల్లి సంగమేశ్వర్ అనే యువకుడు కొద్ది సంవత్సరాల క్రితం ఇస్నాపూర్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఉపా ధిని కోల్పోవడం జరిగింది. తదనాతరం పులిమామిడి రాజు ను సంప్రదించిన వెంటనే వారికి తగిన సహా యాన్ని అందించడం జరిగింది. ఇట్టి ప్రక్రియలో భాగం గా తన కుటుంబాన్ని పోషించకుంట కొరకై ఈకో ఎలక్ట్రికల్ వాహనాన్ని కొనుగోలు చేశారు. ఇట్టి వాహనాన్ని ప్రారంభించుట కొరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథులు ఆహ్వానించారు. తదుపరి పులి మామిడి రాజు విచ్చేసి ఇట్టి వాహనానికి తన స్వహస్తాలతో పూజా కార్యక్ర మాన్ని నిర్వహించి వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా వారి జీవనోపాధిని కల్పించు కున్నం దుకు గాను వారి కుటుంబ సభ్యులు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి సహాయానికి గాను వారి కుటుంబ సభ్యులు పులిమామిడి రాజుకు ధన్యవాదాలు తెలి యజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి కుమారుడు నితిన్ స్వామి, రాగం అనిల్ స్వామి, బొంతపల్లి ఈశ్వరమ్మ, స్వరూప, సంగప్ప, తాలెల్మ రాము, సోమ శంకర్, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.







# ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండ్ల దేవన్ననాయుడు.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డా" చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్ననాయుడుకు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం కొరకు 2002 నుండి ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలకపాత్ర వహించి ఎన్నో కష్టాలకు ఓర్చుకొని ఉద్యమంలో పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తన నియమకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కు రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు తెలిపారు.

# నాచారంలో బిఆర్ఎస్‌కి భారీ షాక్

- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నేటి ఫోకస్ న్యూస్, నాచారం

బిఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలందరూ



ప్రజాపాలనకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని, మీకు ఎల్లవేళలా పార్టీ అండదండలు ఉంటాయని ఆయన భరోసా నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో గడ్డం శ్రీనివాస్, తాటికాయల కుమార్, కే శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్, రాజు, లక్ష్మణ్, బిక్షపతి, నరసింహ, ఎండి హాజీ, శ్రీకాంత్, ప్రతాప్, రాజు, రఘు గౌడ్, ఏ నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, నవీన్ రావు, సునీల్ కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.